# వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 137 సోమవారం | 27 నవంబర్ 2023 | పేజీలు : 10 | వెల రూ. 5




10లో

## మేమంతా నరేందర్ వెంటే..

ముదిరాజ్‌ల మద్దతు

ఆత్మీయ సమ్మేళనానికి భారీగా హాజరు



10లో..

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



9లో

## పశ్చిమలో అభి 'నవ' జోష్..

బాబాయి కోసం అబ్బాయి పోరాటం

తన ఆప్యాయతతో ప్రజలను ముగ్ధుల్ని చేస్తున్న యువనేత

## ఆరూరికి జననీరాజనం..

అభివృద్ధి.. సంక్షేమమే తన ఏజెండా..

అడుగడుగున బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

హ్యాట్రిక్ విజయం పక్కా

బీజేపీ, కాంగ్రెస్‌ల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్



8 లో..



7 లో..

## బీజేపీ 'కీర్తి' కెరటం

భూపాలపల్లిలో కాషాయ జెండా ఎగరడమే లక్ష్యం

ఇద్దరు గండ్రల నడుమ కమల వికాసం

ప్రచారంలో దూసుకెళుతున్న కీర్తి రెడ్డి

అభివృద్ధి నా ఎజెండా అంటూ హామీ

వివరాలు 2లో..



# ఏకమవుతున్న బీసీలు

రాష్ట్రంలో నిశబ్ద విప్లవం

ఐకమత్యమే మహాబలం అంటున్న నేతలు

బరిలో నిలిచిన బీసీలకు అండగా నిలిచేలా స్కెచ్

పార్టీలకతీతంగా ప్రచార పర్వం

చాపకింద నీరులా విస్తరిస్తున్న బీసీ వాదం

దేశ జనాభాలో 70శాతానికి పైగా బీసీ కులాల వారే ఉన్నప్పటికీ రాజ్యాధికారం మాత్రం కలగానే మిగిలింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావొస్తున్నా బీసీ కుల గణన విషయంలోనూ ప్రజలను మభ్యపెడుతూ తప్పుదోవ పట్టించి వారిని మరిపించి, మురిపించే ప్రయత్నం చేయడం తప్ప ఎలాంటి ప్రయోజనం జరుగడంలేదు. అగ్రవర్ణాల ఆధిపత్యంలో అణచివేతకు గురవుతున్న బీసీలంతా ఏకతాటిపైకి రావాల్సిన సందర్భం ఆసన్నమైంది. ఐకమత్యమే మహాబలం అనే నానుడిని నిజం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వ్యూహ రచన చేస్తున్నారు. అన్ని అర్హతలున్న బీసీలను రాజకీయంగా ఎదగనీయడం లేదన్న ఆరోపణలున్నాయి. నోట్లు, మద్యం పంచుతూ గెలవాలనుకునే వారికి ఓటుతో బుద్ధి చెప్పాలంటూ పలు బీసీ సంఘాలు సంకేతాలిస్తున్నాయి. చాపకింద నీరులా విస్తరిస్తున్న బీసీ వాదం రోజు రోజుకూ మరింత బలపడుతోంది. అన్యాయం చేసిన పార్టీలను బొంద పెట్టాలన్న కృత నిశ్చయంతో అడుగుల వేస్తున్నారు.




- వరంగల్ వాయిస్, వరంగల్

# ఏకమవుతున్న బీసీలు



## రాష్ట్రంలో నిశబ్ద విప్లవం
## ఐకమత్యమే మహాబలం అంటున్న నేతలు
## బరిలో నిలిచిన బీసీలకు అండగా నిలిచేలా స్కెచ్
## పార్టీలకతీతంగా ప్రచార పర్వం
## చాపకింద నీరులా విస్తరిస్తున్న బీసీ వాదం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఐకమత్యమే మహబలం అనే నానుడిని నిజం చేయాల్సి తరుణం ఆసన్నమైంది. బీసీ కులాలు అన్ని ఏకతాటిపైకి రావాల్సిన సందర్భం ఇది. రాజ్యాధికారం వైపు అడుగులు పడుతున్న వేళ బీసీలంతా కలిసికట్టుగా కదనరంగంలోకి దిగి పోరాడాల్సిన ఈ సమయంలో అందరూ బేషజాలు వీడాలి. ప్రస్తుత ఎన్నికల తరుణంలో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వ్యూహ రచన చేయాల్సి తరుణం ఆసన్నమైంది. నోట్లు, మద్యం పంచుతూ గెలవాలనుకునే వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఏ పార్టీ నుంచి పోటీ చేసినా వారికి బీసీలు అండగా నిలిచి బీసీ వ్యతిరేకులకు గుణపాఠం చెప్పాలి. ప్రధాన రాజకీయ పార్టీలకు బీసీలు అంటే చిన్న చూపు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు అక్కడక్కడ సీట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నాయి. ఆయా పార్టీల సిద్ధాంతాలు పక్కనపెట్టి తమ సత్తా ఏమిటో చూపించాలి. ప్రతిభ ఉన్న మనల్ని వారి రాజకీయ భవిష్యత్తు కోసం వాడుకుంటున్నారు కానీ, సీట్లు మాత్రం ఇవ్వడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జనరల్ సీట్లలో తల్లి, తండ్రి, కొడుకు, మనవడు వరుసగా రాజకీయాలు చేస్తున్నారే తప్పా, బీసీలకు అవకాశం కల్పించడం కళగానే మిగులుతోంది. ఈ ఎన్నికల్లో బీసీలకు బీఆర్ఎస్ 23 సీట్లు ఇస్తే.. కాంగ్రెస్ 22, బీజేపీ 36 మందికి టికెట్లు ఇచ్చింది.

### నిశ్శబ్ద విప్లవాన్ని తీసుకొద్దాం..

తెలంగాణ పోరులో బీసీ వర్గాలు కీలకపాత్ర పోషించాయి. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో రాష్ట్ర సాధన కోసం బీసీలు పోరాటం చేయడంతోపాటు ప్రాణ త్యాగాలు కూడా చేశారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ బీసీలను దోఖా చేస్తున్నాయి. రెడ్లు, రావులు వారి కుటుంబ ప్రయోజనాల కోసమే పని చేస్తూ.. వారి బంధుగణానికి టికెట్లు ఇప్పించుకుంటున్నారు. బీసీల ఆకాంక్షలను, వారి కోరికలను మాత్రం విస్మరించారు. బీసీల రాజకీయ భవిష్యత్తును గాలికి వదిలిన పార్టీలకు మనం ఓటుతో బుద్ధి చెప్పాలని బీసీలు, బీసీ సంఘాలు ముక్త కంఠంతో నినదిస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ టికెట్లు ఇచ్చిన ప్రాంతాల్లో పార్టీలను పక్కన బెట్టి బీసీ అభ్యర్థులకు అండగా నిలబడేందుకు ముందుకొస్తున్నారు. పార్టీలకతీతంగా అందరం ఒకటేనని, బీసీల సత్తా చాటుదామని అంటున్నారు. ప్రతి ఎన్నికల్లో గోల్ మాల్ మాటలతో మనల్ని బురిడి కొట్టిస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ఆరాటపడుతున్నారు. బీసీ బిడ్డలకు అవకాశాలే లభించడంలేదు..వచ్చినప్పుడైనా మన చైతన్యం ఏంటో చూపించాలని ఎదురు చూస్తున్నారు.

### రాజకీయంగా ఎదగనీయడం లేదు..

అన్ని అర్హతలు ఉన్న బీసీలను రాజకీయంగా ఎదగనీయడం లేదు. రెడ్లు, రావులు వారి స్వప్రయోజనాలకోసం వారి కుటుంబ సభ్యులనే ప్రోత్సహిస్తున్నారు. కాబట్టి బీసీలంతా ఏకమై అన్ని పార్టీల్లో వణుకు పుట్టించాలంటూ పిలుపునిస్తున్నారు. మనమంతా ఐక్యతా, సంఘటితంతో ముందుకెళ్లాలని, బీసీ అభ్యర్థుల విజయంలో మనం పాలుపంచుకోవాలని నిర్ణయించారు. ప్రతి బీసీ బిడ్డ ఈ విషయాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని, బీసీ నినాదాన్ని జనబహుళ్యంలో ప్రచారం చేసేలా దూసుకుపోతున్నారు.

### బీసీలకు మద్దుతు..

పార్టీలకతీతంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీసీ అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో బీసీలు బేషరతుగా వారికి మద్దతు తెలుపుతున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘాలు పిలుపునిచ్చాయి. బీసీ కుల సంఘాలన్ని ఏకతాటిపైకి వచ్చి వరంగల్ పశ్చిమ, తూర్పు, పరకాల లాంటి నియోజకవర్గాల్లో బీసీ అభ్యర్థుల విజయం కోసం పని చేస్తున్నారు. కుల సంఘాలు సమావేశమై తమ మద్దతును ప్రకటిస్తున్నాయి. వివిధ పార్టీల్లో అవకాశం వచ్చిన బీసీ అభ్యర్థులకు అండగా మేముంటామని బాహాటంగానే చెబుతున్నారు. ఏదిఏమైనా బీసీల ఐక్యతతో అన్ని పార్టీల్లో భయం మొదలైంది. బీసీలను ఎలా ప్రసన్నం చేసుకోవాలో అనే వ్యూహాల్లో ప్రధాన పార్టీలన్నీ తలమునకలయ్యారు. ఇది ఇలానే కొనసాగితే బీసీలకు రాజ్యాధికార సాధన పెద్ద కష్టమేమీ కాదనిపిస్తోంది. బీసీ అభ్యర్థుల గెలుపు దిశగా ఇప్పుడు అడుగులు పడితే భవిష్యత్తులో రాజ్యాధికారం అనేది సునాయాసంగా సాకారమవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




### మోదీ వెంటే బీసీలు

**- దాసు సురేష్ బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు**

సామాజిక తెలంగాణకు కట్టుబడిన బీజేపీని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిద్దామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ పిలుపునిచ్చారు. బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటే తెలంగాణ బీసీలు ఉన్నారని పేర్కొన్నారు. బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చిన బీజేపీని గెలిపించి బీసీ రాజ్యాన్ని తెచ్చుకుందామన్నారు. జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న పార్టీ ఒక బీసీని సీఎం చేసేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. బీసీ సీఎం చేస్తానన్న బీజేపీకే బీసీలంతా మద్దతుగా నిలవాలని దాసు సురేష్ కోరారు. బీసీల చిరకాల ఆకాంక్ష అయిన బీసీ సీఎం కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూనే ఉన్నామనీ , మోడీ ఒక బీసీ ప్రధానిగా ఉండడం, తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించడం చారిత్రాత్మక శుభపరిణామమన్నారు. బీసీ ముఖ్యమంత్రి సాధన కోసం బీసీ లంతా బీజేపీతో పాటు నిలవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు.

### బీసీ కులాల బలం చూపిస్తాం..

33 బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనం విష్ణు ప్రియ గార్డెన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో 119 నియోజకవర్గాల్లో బీసీ అభ్యర్థులు ఎక్కడ పోటీ చేసినా వారికి బీసీ కులాలు మద్దతుగా నిలవాలని తీర్మానించారు. ఈ సమావేశానికి వరంగల్ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై బీసీలంతా ఏకం కావాల్సిన తరుణం ఆసన్నమైందని, బీసీ కులాల అభివృద్ధి రాజ్యాధికారంతో సాధ్యమవుతుందన్నారు. కాబట్టి బీసీలు ఎక్కడ పోటీ చేసిన వారిని గెలిపించాల్సిన బాధ్యత బీసీ కులాలపై ఉందన్నారు. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ ఆత్మీయ సమ్మేళనం బీసీల బల ప్రదర్శనకు వేదికగా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బుగులోని గుట్టల్లో.. భక్తుల సందడి

## భక్తులతో కిటకిటలాడిన జాతర
## ప్రత్యేక ఆకర్షణగా ప్రభ వాహనాలు
## పాడిపంటలు అభివృద్ధి చెందాలంటూ ప్రత్యేక పూజలు

**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని తిరుమలగిరి శివారు బుగులోని వేంకటేశ్వరస్వామి జాతర సోమవారం గోవిందనామ సంకీర్తనలతో మారు మోగింది. జాతర ఉత్సవాల్లో రెండో రోజు స్వామివారికి మొక్కులు చెల్లించేందుకు భక్తులు పోటెత్తారు. సోమవారం కార్తీక పౌర్ణమి కావటంతో తెల్లవారుజాము నుంచే భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు తండోప తండాలుగా తరలివచ్చారు. కొండపై కొలువుతీరిన వేంకటేశ్వరస్వామి సన్నిధికి చేరుకొని తనివితీరా మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో ఆదివారం మొదటి రోజు అలివేలు మంగ పద్మావతి సమేతంగా శ్రీబుగులోని వేంకటేశ్వరస్వామి వంశీయ అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్లు వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిపించారు. కళ్యాణం అనంతరం అభయ స్వరూపుడిగా భక్తులకు దర్శనమిచ్చే వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. తడిబట్టలతో గుట్టపైకి చేరుకొని కోరిన కోర్కెలు నెరవేర్చాలని భక్తులు తమ తలనీలాలు సమర్పించుకున్నారు. గుట్ట దిగువన ఉన్న శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

### ఆకట్టుకున్న ప్రభ బండ్లు..

ప్రతిఏటా కార్తిక మాసంలో జరిగే బుగులోని వేంకటేశ్వర స్వామి జాతరకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఐదు రోజుల ముందు నుంచే ప్రభ బండ్లను తయారు చేస్తారు. రోజు డప్పు చప్పులతో టపాసులు పేలుస్తూ ఎడ్లబండ్లపై, ట్రాక్టర్ల పై ఊరేగింపుగా జాతరకు తీసుకువస్తారు. ఈ ప్రభ బండ్లు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభ బండ్లు జాతరకు వస్తున్న సమయంలో జాతరలో భక్తులతో కిక్కిరిసింది. కొంతమంది భక్తులు మేకలను బండి కి కట్టుకొని ఊరేగింపుగా జాతరకు వచ్చారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా రేగొండ ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు. జాతరలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో బిల్లా శ్రీనివాస్, ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలించారు.

### వైద్య శిబిరం ఏర్పాటు..

జాతరలో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు హనుమకొండ డీఎంహెచ్ ఓ డాక్టర్.మధుసూదన్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ కొమురయ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా రేగొండ పీహెచ్సీ డాక్టర్ హిమబిందు వైద్యశిబిరాన్ని నిర్వహించారు.

### లక్ష్మీదేవి దేవి కటాక్షం లభించాలని..

కార్తీక పౌర్ణమి వేల బుగులోని వేంకటేశ్వర స్వామి ఆలయం కొత్త శోభను సంతరించుకుంది. బుగులోని గుట్టపై గండ దీపాన్ని ఏర్పాటు చేయగా అర్చకులు వేద మంత్రోత్సవల నడుమ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆ దీపం వెలుతురును సమీప గ్రామాల ప్రజలు వీక్షించి పులకించి పోయారు. గుట్టపై దేవునికి దీపం వెలిగించడం వలన గండాలు పోయి, రైతులకు పాడి పంటలు అభివృద్ధి చెందుతాయని, ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయని, లక్ష్మీదేవి కటాక్షం లభిస్తుందని, దీపాన్ని దర్శించుకోవడం వలన అరుణాచలేశ్వరుని దర్శించిన ఫలితం ఇక్కడి భక్తుల విశ్వాసం.

### మద్యం నిషేధం..

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జాతరలో మద్యం అమ్మ రాదని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతర ప్రాంగణంలో, అటవీ ప్రాంతంలో మద్యం అమ్మినా, గుంపులు గుంపులుగా మద్యం సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు, భక్తులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.











## ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలట్ అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తగు చర్యలు తీసుకొని, ఉద్యోగులందరికి పోస్టల్ బ్యాలెట్ అందించి, ఉద్యోగుల ప్రజాస్వామ్య హక్కు కాపాడి, రాజ్యాంగ బద్ధంగా లభించిన ఓటుహక్కును వినియోగించుకునే విధంగా చూడాలని టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. అందుకోసం 27, 28తేదీలతో పాటు, అవసరం అయితే డిసెంబర్1, 2తేదీలతో కూడా ఓటుహక్కు వినియోగించే విధంగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓటును నిర్భయంగా వినియోగించుకోండి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** డిసెంబర్ 30న జరిగే ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కోరారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకూడదని, ప్రజలు పోలింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్ లు, అగ్గిపెట్టెలు, నీళ్ల బాటిళ్లు, ఇంకు బాటిల్ తీసుకెళ్లడం నిషేధించినట్లు తెలిపారు. పేలుడు పదార్థాలు, ఆయుధాలు, బాణాసంచాలు లాంటి నిషేధిత వస్తువులను తీసుకువెళ్లకూడదన్నారు. ఓటరు ఎవరికి భయపడకుండా నిర్భయంగా ఓటు వినియోగించుకోవాలని, ఎవరైనా ఓటర్లను ఇతరులు భయభ్రాంతులకు గురి చేస్తే దగ్గరలో ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఓటింగ్ సమయంలో ఓటర్స్ కు ఎలాంటి ఇబ్బందులు కలిగినా, బెదిరింపులకు గురైన వంగర పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ 87126 85 016, ఎస్ఐ వంగర ఫోన్ నంబర్ 87126 85132, సీఐ ఎలుకతుర్తి ఫోన్ నంబర్ 87126 85129లకు సమాచారం అందించాలని కోరారు.

## పోలీసుల కవాత్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని గోవిందాపూర్, మాందారిపేట, సూరంపేట, గట్ల కనపర్తి గ్రామాల్లో పోలీసులు కవాత్ నిర్వహించారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎలక్షన్ల దృశ్య గ్రామాలలో ఎలాంటి అవకతవకలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్లు జరుగుతాయని ప్రజలకు నమ్మకాన్ని కలిగించడం కోసమే బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (ఆర్మీ )బలగాలతో శాయంపేట ఎస్సై డి. దేవేందర్ పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.

## బీజేపీ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి,పగడాల కాళీ ప్రసాద్ రావుకు మద్దతుగా దామెర మండలం ల్యాదెల్ల గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు డెంగు నవీన్, పిడుగు అనిల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల రమేష్, మండల ఉపాధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జి మాందాటి శ్రీకాంత్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సుధాకర్, సీనియర్ నాయకులు మాదాసి చిరంజీవి, కొలనుపాక సుధాకర్, ప్రశాంత్, సంకపెల్లి రాకేష్, తిరుమలేష్, గోపిరాజు దేవేందర్, గొడిశాల సాంబరాజు, బత్తుల సుమంత్, అన్నబోయిన రోహిత్, బత్తుల విశ్వంత్, నాన్న బోయిన శ్రీనివాస్, ఇంద్ల వినయ్, కన్నబోయిన రవి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ రాజ్యం తీసుకొద్దాం

### వర్ధన్నపేట అభ్యర్థి నాగరాజు



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** ప్రజాదీవెన యాత్రలో భాగంగా 65వ డివిజన్ హసన్ పర్తి, చింతగట్టు గ్రామంలో నిర్వహించిన ప్రజా దీవెన యాత్రలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్నారం గ్రామానికి ఏం అభివృద్ధి చేశారని ప్రజల సాక్షిగా మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కు సవాల్ విసురుతూ, భూములు అన్ని స్వాహా చేశాడని విమర్శించారు. నిన్ను, నీ భూకబ్జాలు, నీ అక్రమాల మీద చార్జ్ షీట్ తయారుచేసి నిన్ను జైలుకు పంపించేవరకు నేను నిద్రపోనంటూ నాగరాజు మండిపడ్డారు. హసన్ పర్తి మండల గ్రామ గ్రామ ప్రజలందరూ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ చేసిన అక్రమాలను గుర్తు పెట్టుకొని ఈనెల 30న కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. హసన్ పర్తి, చింతగట్టులను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని, ఒక పెద్ద కొడుకులా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమీండ్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ పీసీసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎల్‌ఐసీ వెంకన్న, జోరుక పూల కిరణ్, స్వామి, మోడెం శ్రీను, మాజీ సర్పంచ్ రాజ మల్లమ్మతో పాటు హసన్ పర్తి మండల సీనియర్ నాయకులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, కిసాన్ సెల్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో చల్లా హ్యాట్రిక్ పక్కా



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ బావుల దగ్గర కరెంట్ కోసం కాపు కాచే రోజులు వస్తాయని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని 4, 19, 22వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణ మహిళలు జ్యోతికి మంగళ హారతులతో డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాని రైతులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతుల బతుకులు ఆగమవుతాయి. తెలంగాణ ప్రభుత్వంలో రైతులు 24గంటల కరెంట్‌తో మంచిగా పంటలు పండించుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణిని ఎత్తేస్తామంటున్నారని, మళ్లీ పాత రెవెన్యూ వ్యవస్థను తీసుకువచ్చి రైతులను, ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతారని మండిపడ్డారు. మంచి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికే అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పతిని గెలిపించాలని సతి ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కాళీ ప్రసాద్ రావును గెలిపించాలని కోరుతూ వారి సతీమణి డాక్టర్ స్వర్ణలత సోమవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ సతీమణి బీసీ అభ్యర్థిని గెలిపించుకొని బీసీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. దీనికి బీసీలంతా ఏకం కావాలని కోరారు. ఈ సందర్భంగా వంగాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల కేంద్రంలోని గౌడ సంఘం ముత్యాల ప్రకాష్ గౌడ్ బొల్లెపల్లి గణపతి, బొల్లెపల్లి యాదగిరి పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, పూజారి సత్యనారాయణ, ఎంపీటీసీ భయ్యా రమరాజు, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, భయ్యా అఖిల్, మాజీ జడ్పీటీసీ టి.సత్యనారాయణ, వంగాల బుచ్చిరెడ్డి, వేములపల్లి శ్రీలత, సుచిత్ర, శైలజ, అనిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డం నాగార్జున ముదిరాజ్‌ను గెలిపించండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎంసీపీఐయూ అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్ డీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ గడ్డం నాగార్జున ముదిరాజ్ కెమెరా గుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆదరించి గెలిపించాలని ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ పిలుపు నిచ్చారు. కాజీపేట 62వ డివిజన్ లో సోమవారం వారు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలతో, అమరవీరుల త్యాగాలతో స్వరాష్ట్రాన్ని సాధించుకుంటే ఆచరణలో యువత, నిరుద్యోగులు, బహుజనులు, మహిళలు, కార్మికుల, వివిధ వర్గాల ప్రజానీకం ఆశలన్నీ అడియాశలయ్యాయన్నారు. రాష్ట్రం అప్పుల కుప్పగా మారి ఉద్యోగులకు, సంక్షేమ పథకాలకు సరైన సమయంలో నిధులు ఇవ్వలేని స్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆస్తులను అమ్మకానికి వేలం వేస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు నిరుద్యోగం, నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోతుంటే, పాలన సరిదిద్దుకోవాల్సింది పోయి నియంత పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఒక మాటలో చెప్పాలంటే గత కాంగ్రెస్, టీడీపీ పాలనకు బీఆర్ఎస్ పాలనకు పెద్దగా తేడా లేదన్నారు. పైగా బీజేపీ లాంటి పార్టీలతో కలిసి రహస్య ఒప్పందం కుదుర్చుకొని రాష్ట్ర ఖజానాను కొల్లగొడుతూ రాజ్యాంగ ప్రజాస్వా మ్య విలువలకు వ్యతిరేకమైన పాలన కొనసాగిస్తూ అమలు పరుస్తున్నారని మండిపడ్డారు. నూటికి 93శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమం అనేది అందని ద్రాక్షలాగా మారిందన్నారు. అమలు కానీ, పనికిరాని పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎంసీపీఐ(యూ) ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం నాగార్జున ముదిరాజ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, పార్టీ సభ్యులు గాయి రామ్ మోహన్, బనేష్ గడ్డం సుధారాణి, పిట్టల సాయి కుమార్, గడ్డం రాజు, పోలబోయిన రాజు, జవాజి బబుల్, గడ్డం బాలకృష్ణ, గడ్డం కోమల, పిట్టల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా, నాన్నా. ఇవ్వండి ఓటు హామీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా 30న జరిగే ఎన్నికల్లో నిజాయితీగా ఓటు వేస్తామని అమ్మా, నాన్న.. మీరు మాకు హామీ ఇవ్వండని తల్లిదండ్రులను పిల్లలు వేడుకుంటూ, వారి నుంచి సంతకంతో కూడిన హామీ పత్రాన్ని తీసుకునే వినూత్న కార్యక్రమాన్ని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టింది. ఉర్సు, కరీమాబాద్ లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోగల, నిజాయితీ గల నాయకుడిని ఎన్నుకోవాలని, పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు అని, ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు కాపలాదారుడేనని అన్నారు. తల్లిదండ్రులను ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యం చేసే కార్యక్రమంలో ప్రతి విద్యార్థి భాగస్వాములై అత్యధిక ఓటింగ్ శాతాన్ని మన జిల్లా సాధించేలా చూడాలని కోరారు. భారతి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా ఓటు వేయాలని మాకు హామీ ఇవ్వండనే కరపత్రాలను అతిథులు ఆవిష్కరించి ఆయా ప్రాంతాలలో గల స్కూలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, శ్రీరాముల వీరన్న, గుడిమల్ల శ్రీనివాస్, గుడిమల్లె శ్రీనివాస్, సురేష్, సత్యనారాయణలతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 53వ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బీఆర్ఎస్ నాయకుడు గజ్జెల జీవన్, పుల్లా చిన్న ఆధ్వర్యంలో 53వ డివిజన్ లోని ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మొద్దని, దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాస్యంకు పెయింట్ కార్మికుల మద్దతు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని కాజీపేట పెయింట్ కార్మికులు తెలిపారు. పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట మీడియా పాయింట్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి కనకం శివ కుమార్ మాట్లాడుతూ దాస్యం వినయ్ భాస్కర్ కార్మికుల పక్షపాతి అని, నిత్యం కార్మికులకు ఎల్లవేళలా తోడు నీడగా ఉండే నాయకుడని అన్నారు. 47, 62, 63వ డివిజన్లలో 200పైగా పెయింట్ కార్మికుల కుటుంబాలు ఉన్నాయన్నారు. వినయ్ భాస్కర్ ను అధిక మెజారిటీతో గెలిపించేందుకు మా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట పెయింట్ అసోసియేషన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్, కోశాధికారి షేక్ జలీల్ అహ్మద్, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపట్నుంచి 3 రోజులు మద్యం షాపులు బంద్

**వరంగల్ వాయిస్, క్రైం :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు బంద్ కానున్నాయి. రేపు సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనున్న నేపథ్యంలో అప్పటినుంచి ఈ నెల 30న ఎన్నికలు ముగిసే వరకు మూసివేయాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా షాపులు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అటు పలు కమిషనరేట్ల పరిధిలో రేపు సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమలులోకి రానుంది.

# కారు గుర్తుకు ఓటేయాలి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** కాజీపేట 47వ డివిజన్ నాయకుడు ధూపెల్లి రఘు ఆధ్వర్యంలో డీజిల్ కాలనీ చౌరస్తా నుంచి 500మంది మహిళలతో డివిజన్ అధ్యక్షుడు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి డీజిల్ కాలనీ, మెయిన్ రోడ్డు బాపూజీ నగర్, జూబ్లీ మార్కెట్, మెయిన్ రోడ్ కాజీపేట చౌరస్తా మీదుగా డీమార్ట్ ప్రక్కన ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి డోర్ టు డోర్ తిరిగి వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు ప్రజలను కోరామన్నారు. మెయిన్ రోడ్ లో ప్రతి షాపుకు, ప్రతి ఇంటికి తలుపు తట్టి కరపత్రం అందజేసి దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం కార్పొరేటర్ సంకు నర్సింగరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమ ఫలాలు, దాస్యం వినయ్ భాస్కర్ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓటు వేయాలని కోరారు. మూడోసారి ముచ్చటగా సీఎం కేసీఆర్‌ని ఆశీర్వదించాలని, దాస్యం వినయ్ భాస్కర్ ను ఐదో సారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు, ఇంచార్జ్ దశరథం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దూపెల్లి రఘు, పసునూరి మనోహర్, కొత్త రవి, ఉడుతల బాబు, గబ్బిట శ్రీనివాస్, మరియాల కృష్ణ, సిరిల్ లారెన్స్, మైలారం శంకర్, కొండ్ర శంకర్, దువ్వ నరేష్, రాబర్ట్, పూర్ణిమ, పోగుల శ్రీనివాస్, పోతుల సాంబయ్య, కొండేటి సునంద్, కాలేశ్వరం శ్రీకాంత్, వేణు, ఎండీ మతిన్, ఉగ్గుల భద్రయ్య, కక్కిరాజు, నర్మెట్ట వేణు, బారబారి శ్రీకాంత్, సిలివేరు విజయ భాస్కర్, రాజ్ కుమార్, పప్పుల గోవర్ధన్, ప్రసాద్, కంపెల్లి లక్ష్మణ్, నర్సింగరావు, కాళేశ్వరం వెంకటేష్, ముసపాక శ్రీనివాస్, జెర్రీపోతుల వెంకన్న, బూత్ కమిటీసభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే చేనేతలకు న్యాయం

### వరంగల్ తూర్పు అభ్యర్థి కొండా సురేఖ



**వరంగల్ వాయస్, వరంగల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే, చేనేతలకు న్యాయం జరుగుతుందని, కొత్తవాడ చేనేత ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ అన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొత్తవాడ చేనేత దరిలను ప్రభుత్వంతో ఖరీదు చేసి చేనేతలకు న్యాయం చేశానని తెలిపారు. నేను పద్మశాలి ఆడపడుచునని, నన్ను భారి మెజారిటీతో గెలిపించాలని కొరారు. ఈ సమావేశంలో పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పద్మశాలి మగ్గంపై కాలు వేసి అవమానించిన నరేందర్ ను సాగానంపాలన్నారు. కార్పొరేటర్ గుండేటి నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి కార్పొరేషన్ టికెట్స్ అమ్ముకొని, అవినీతి, అక్రమాలతో, డబ్బుతో వీర్రవీగుతున్న నన్నపునేని నరేందర్ ను చిత్తుగా ఓడించాలని కొరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు వోడ్నాల నరేందర్, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, డాక్టర్ మంత్రి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్‌ను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండల కేంద్రంలో సోమవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరిని చేతి గుర్తుకు ఓటు వేసి పొన్నం ప్రభాకర్ ను అధిక మెజార్టీతో గెలిపియాలని కాంగ్రెస్ పార్టీకి జిల్లా నాయకుడు పచునూరి కరుణాకర్ కోరారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ దొరల పార్టీని ఓడించాలని, సింగపురం దొర హుస్నాబాద్ కు చేసింది ఏమీ లేదన్నారు. అంతే కాకుండా భీమదేవరపల్లి మండలంలో వారు చేసిన పనులు ఏమి లేవని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి సదానందం, మారుపాటి శ్రీనివాస్ రెడ్డి, సదానందం, మడిపల్లె సదానందం, మాచర్ల కుమార్, చాగంటి వెంకటేశ్వర్లు, డబ్బా శంకర్, డిష్ అశోక్, బెల్లంపల్లి కుమార్, శ్రీనివాస్, రాకేష్, సదానంద, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివనగర్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివనగర్ లో 34వ డివిజన్ అధ్యక్షుడు చిట్టి మండల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొండా సురేఖను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి మేనిఫెస్టోలోని పథకాలను ప్రతి ఇంటికి, గడపగడపకు వెళ్లి కార్యకర్తలు వివరిస్తున్నారు. బ్యాలెట్ పేపర్ లో రెండో నెంబర్ మీద ఉన్న చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో జిల్లా నాయకులు కరాటే ప్రభాకర్, శెట్టి రాజేష్, కృష్ణ కుమారి, భాషెట్టి వెంకటేశ్వర్లు, రంగరాజు వినయ్, లావణ్య, స్రవంతి, శ్రీలత , రాజేష్, సౌమ్య, సరిత తదితర, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ హఠాన్మరణం



**వరంగల్ వాయిస్, కాటారం :** మండలంలోని శంకరంపల్లి మాజీ సింగిల్ విండో చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాగరి పెంటయ్య సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. స్వర్గీయ మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావుకు సమకాలీకుడు జాగరి పెంటయ్య మృతదేహానికి ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని శాసనసభ్యుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి , కాటారం సింగిల్ విండో చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి సందర్శించి, పెంటయ్య పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ తోట జనార్ధన్, బీజేపీ అభ్యర్థి చందుపట్ల సునీల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావుల వెంకట రమేష్ గౌడ్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ లో నన్ను నమ్ముకున్న ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నా శ్రేయోభిలాషులకు, మిత్రులకు, స్నేహితులకు న్యాయం చేయలేక పోతున్నానని మనస్థాపనతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. నన్ను నమ్ముకున్న వారి ఒత్తిడి మేరకే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# ఓటుకు పదివేలిచ్చినా చల్లాను బొంద పెట్టాలి

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సగర వీధి, భూపాలపల్లి రోడ్, పోచమ్మ గుడి, మెయిన్ రోడ్డుపై పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ, ప్రజలు బాంబులు పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. బీజేపీకి జై కొడుతూ పరకాల ప్రాంతమంతా కాషాయమై ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ 25రాష్ట్రాల్లో పరిపాలించే భారతీయ జనతా పార్టీ అని 25రాష్ట్రాల సంక్షేమ పథకాలు అందించే భారతీయ జనతా పార్టీ గెలిపిస్తే తెలంగాణలో ప్రజాస్వామ్యుతంగా బీసీ ముఖ్యమంత్రి గెలుస్తాడని అన్నారు. పరకాల మహిళలకు ఓటర్లకు నిజానిజాలు తెలుసన్నారు. పరకాలలో ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు పోటీ చేస్తున్నారని నర్సంపేట అభివృద్ధికి ఆటంకం కలిగించిన వ్యక్తిని రేవూరి ప్రకాష్ రెడ్డి అని, రెండో వ్యక్తి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలను అన్ని రకాల అన్యాయం చేసిన వ్యక్తి అని అన్నారు. ఎక్కడ మొరం కనపడితే అక్కడ దొంగలించడమే ధర్మారెడ్డికి తెలుసని, పరకాలలో రెండుసార్లు గెలిచి వేల కోట్లు సంపాదించిన ధర్మారెడ్డిని బొంద పెట్టాలని గుర్తు చేశారు. పరకాలలో ఒక బీసీ బిడ్డ, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల పరిధిలోని ముప్పారం గ్రామంలోని శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయంకు కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. శ్రీ ముఖ్యనాథస్వామి పునఃప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతిష్ట చేసిన సాక్షి గణపతి, ముఖ్యనాథస్వామి, నందీశ్వరుడు, శ్రీ రాజరాజేశ్వరీ దేవి, శ్రీ విఘ్నేశ్వరుడు, కాలభైరవస్వామి, సుబ్రమణ్యస్వామి, పరివార సహిత దేవతలు అందరినీ భక్తి శ్రద్ధలతో దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అదే విధంగా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి ఆలయ దర్శనం చేసుకున్నారని శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం పునఃనిర్మాణం వ్యవస్థాపకుడు, ట్రస్ట్ ఛైర్మెన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషు కుమార్, ట్రస్ట్ సభ్యులు దారపు వినోద్, గూళ్ల కొమురయ్య, ఎతిరాజుల యాదగిరి, నరసింహ స్వామి, గుంటిపల్లి సంపత్ కుమార్, కందారపు రామకృష్ణ, పల్లె రమేష్, అన్నం అశోక్, వల్లెపు మొగిలి, కొన్నే రవీందర్ రెడ్డి, వజ్ర రాజబాబు, దారపు రాములు, గజవెల్లి శ్రీనివాస్, మారబోయిన శ్రీనివాస్, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**వరంగల్ వాయిస్, శాయంపేట:** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం శాయంపేటలోని శ్రీ భక్త మార్కండేయ, శ్రీ మత్స్య గిరి స్వామి, పెద్ద కొడపాక గ్రామంలోని రాజా రాజరాజేశ్వరి ఆలయాలలో భక్తులు బారులు తీరారు. ఉదయం వేకువజాము నుంచే భక్తుల రాకతో ఆలయాలు శివనామ స్మరంతో మారుమోగాయి. ఆలయ అర్చకులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

## పాలకుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగురేస్తాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించుకొని పాలకుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో భారీ ర్యాలీ నడుమ ఈవీఎంలతో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని రాజకీయ పార్టీలు దేశంలో చాలా ఉన్నాయని, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇవ్వని హామీలు కూడా పేద ప్రజల కోసం రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబరాక్, 24గంటల కరెంట్ లాంటి మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గద్దల శ్రీకాంత్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు గూడేల్లి ఎల్లయ్య, యాసారపు వెంకటేశ్వర్లు, యాకసోములు, బీరయ్య, పనికర ఉప్పలయ్య, గట్టు నవీన్ కుమార్, బొమ్మెర భాష, మల్లెపూల సైదులు, డోనుక రాంబాబు, మద్దెల సంతోష్, బోట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో సుప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజుల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శోభకృత్ నామ సంవత్సర కార్తీక శుద్ధ నవంబర్ 14 నుంచి మార్గశిర శుద్ధ ప్రతిపద్ డిసెంబర్ 13 బుధవారం వరకు కార్తీక మాసోత్సవ పూర్వక కార్యక్రమాల్లో భాగంగా నేడు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఉదయం నాలుగు గంటల నుండి ఆలయ ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి, అభిషేకాల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో హాజరై దర్శనంలో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి పూజ కార్యక్రమాల్లో భాగంగా వజ్ర గ్రధిత పాశుపతమహా రుద్రయాగ సహిత ఆకాశ దీపోత్సవ మహా అన్నదాన మహోత్సవాలను దేవాలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గత 15రోజులుగా ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవంగా స్వామివారికి నిత్యం పూజలు నిర్వహిస్తు దర్శనముకు వచ్చిన భక్త మహాశయులకు ఆలయ ప్రాంగణంలో నిత్యాన్నదానాలు నిర్వహించారు. నిత్యాన్నదానాలలో భాగంగా సోమవారం కొత్తూరు పద్మావతి -రాజేశ్వర్ దంపతులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా సుమారు ఐదు వేల మంది పాల్గొన్నారు. అల్పాహార కార్యక్రమం గందె ఉదయ లక్ష్మి-సత్యానందం , బండి రమాదేవి -సారంగపాణి, బుర శ్రీనివాస్ -జయలక్ష్మి, కోడెల రజిత -రమేష్ ,ఆకుల రమాదేవి -సంజీవయ్య దంపతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సోమవారం కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయం విద్యుత్ కాంతులతో అలంకరించడం జరిగిందని తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం 4గంటలకు సుప్రభాత సేవ, ఉత్సవ అనుజ్ఞ, విగ్నేశ్వర పూజ, ధనకనకాభిషేకము, అష్టోత్తర శత శంఖాభిషేకము, 108 శంఖాలతో విశేష శంఖాభిషేకము. విశేష ధన కనకాభిషేకం నిర్వహిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం సాయంత్రం 6గంటలకు ఆకాశదీపోత్సవము, 7గంటలకుస్వామివారి పల్లకి సేవ, రాత్రి 8గంటలకు జ్వాలాతోరోనోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య, భక్తులు పలువురు పాల్గొన్నారు.

# రాజకీయ భిక్ష పెట్టింది ధర్మసాగర్ ప్రజలే

## బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ న్యూస్ :** కడియం శ్రీహరి అనే నాకు బ్రాండ్ ఇమేజ్ ఇచ్చింది, తెచ్చింది ధర్మసాగర్ గ్రామ ప్రజలేనని కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్, నారాయణగిరి, ముప్పారం గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మసాగర్ లో సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ప్రచార సభలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విచ్చేసి మాట్లాడుతూ కడియం శ్రీహరి అంటే ఒక బ్రాండ్ అని ఇమేజ్ తెచ్చి పెట్టింది.. నాకు రాజకీయ బిక్ష పెట్టి, అధిక మెజారిటీ ఇచ్చింది ధర్మసాగర్ ప్రజలేనని అన్నారు. 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు కూడా తప్పు చేయలేదన్నారు. మీకు తల వంపులు తేలేదని, నిజాయితీగా పని చేశానని, నిబద్ధతతో పనిచేశానని తెలిపారు. మీరు నాకు ఇచ్చిన అధికారాన్ని గ్రామాల అభివృద్ధికి ఉపయోగించానన్నారు. 2002లో దేవాదుల రూపకల్పన చేసినప్పుడు హుస్నాబాద్, హుజురాబాద్ వైపు వెళ్లే పైప్ లైన్ ను ధర్మసాగర్ కు వేయించానని, చెరువును రిజర్వాయర్ చేశానని ఆయన గుర్తు చేశారు. ధర్మసాగర్ చెరువును చూసి నాకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే నక్కల తూము ఓపెన్ చేయిస్తానని, ధర్మసాగర్ చెరువును చెరువు కట్టను సుందరీకరణ చేసి దాన్ని టూరిస్ట్ స్పాట్ గా తీర్చిదిద్దుతానని, నా హయాంలో కోటి రూపాయలతో మండల కాంప్లెక్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి, 300కు పైచిలుకు మోడల్ కాలనీ ఇండ్లు ఇప్పించామని, మరొక్కసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి అవకాశం ఇస్తే నేను మీ సేవలో ఉంటానని ఆయన మాట ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, ధర్మసాగర్ మండలంలోని ప్రజలకు అందాయి కాబట్టి, భారత రాష్ట్ర సమితి కేసీఆర్ నాయకత్వంలో కారు గుర్తుకు ఓటు వేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో నన్న గెలిపించాలని కోరారు.

# పరకాలను ఎంతో అభివృద్ధి చేశా

## బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి




**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని ఈ ఎన్నికల్లో ప్రజలు నా వెంటే ఉండి తనను గెలిపిస్తారన్న నమ్మకాన్ని బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి వ్యక్తం చేశారు. సోమవారం పరకాల పట్టణంలోని బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో ప్రజలు మూడోసారి గెలిపించి తీరుతారన్న ధీమాను వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గాన్ని రూ.4,500కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారని ఆయన అన్నారు. పరకాల పట్టణ ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకువచ్చి పరకాలను అభివృద్ధి చేశానని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల అభివృద్ధి చెందినంతగా వేరే నియోజకవర్గం చెందలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచే నాటికి పరకాల నియోజకవర్గం ఎంతో అధ్వానంగా ఉండేదని పేర్కొన్నారు. పరకాలలో ఒకప్పుడు ఉన్న ఆర్డీవో కార్యాలయాన్ని తిరిగి తీసుకువచ్చి పరకాల ప్రజల మెప్పులు పొందానన్నారు. పరకాల నగర పంచాయతీగా ఉన్న సమయంలో దాన్ని మరింత అభివృద్ధి చేసి మున్సిపాలిటీగా తయారు చేయడం జరిగిందన్నారు. పరకాల మున్సిపాలిటీకి కొత్త భవనాన్ని ఏర్పాటు చేసి ఆర్డీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలు ఒకే చోట నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పరకాల నియోజకవర్గంలో ఉన్న అన్ని రోడ్లను బీటీ రోడ్లుగా మార్చి డబుల్ రోడ్లుగా తయారు చేయడం జరిగిందని చెప్పారు. పరకాలలో ఉన్న 30 పడకల సివిల్ హాస్పిటల్ ను 100 పడకలుగా మార్చి రూ.30 కోట్లతో హాస్పిటల్ భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. పరకాల నియోజకవర్గంలో గీసుకొండ, సంగెం మండలాలలో దేశం గర్వించదగ్గ టెక్స్ టైల్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. పరకాల అభివృద్ధి చెందలేదని, కళ్లు లేని కబోదులు వచ్చి మాటలు చెప్తారని, వాళ్లను నమ్మవద్దని కోరారు. పరకాలలో తన గెలుపును ప్రజలు ఎప్పుడో నిర్ణయించారని, ఇక మిగిలింది ప్రకటనేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ పెట్టొద్దని రాస్తారోకో




## గంటపాటు నిలిచిన వాహనాలు
## సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివనగర్ రుద్ర మాంబా నగర్ మహిళలు, యువత సాయిబాబా గుడి సమీపంలోని మెయిన్ రోడ్ ప్రాంతంలో వైన్ షాప్ పెట్టొద్దని, వైన్ షాప్ కోసం నిర్మిస్తున్న నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని సోమవారం మధ్యాహ్నం గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు, యువత మాట్లాడుతూ వైన్ షాప్ కోసం కడుతున్న నిర్మాణం సాయిబాబా గుడికి సమీపంలో ఉందని, ఈ ప్రాంతానికి సమీపంలో పాఠశాల కూడా ఉందని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వైన్ షాప్ తెరిస్తే సమీప ప్రాంతంలోని తమకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు. వెంటనే వైన్ షాప్ నిర్మాణాన్ని ఆపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని లేదంటే మరిన్ని ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వైన్ షాప్ ను ఆపాలని ఆందోళన నిర్వహించడంతో సుమారు గంటపాటు భారీగా ట్రాఫిక్ జామ్ చోటుచేసుకుంది. ట్రాఫిక్ జాం అవడంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని మహిళలకు సర్దిచెప్పారు. పోలీసులు సంబంధిత అధికారులకు కలిసి సమస్యను వివరించి పరిష్కరించుకోవాలని చెప్పడంతో వారు శాంతించారు. అధికారులను తిరిగి కలుసుకొని అప్పటికి వారు వైన్ షాప్ ను ఈ ప్రాంతం నుంచి తరలించకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.




## మూడోసారి గెలిచేది బీఆర్ఎస్సే



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని వెలికట్టె గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగానికి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బంధు కొమురయ్య ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటిపారుల శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి ఎర్రబెల్లి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో మూడోసారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారం చేపట్టనుందని తెలుపుతూ పార్టీలో చేరిన వారికి రాబోయే రోజుల్లో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు యువత పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు బంధు సునీత, చెడుపాక మంగమ్మ, లింగాల వెంకటమ్మ, లింగాల రాజేశ్వరి, గడ్డల రమాదేవి, వెల్తూరి శాంతమ్మ, బంధు ధనమ్మ, వడ్లకొండ శాంతమ్మ, రాధా ప్రభాకర్ చేరారు.

## తెలంగాణ ఉద్యమకారుల మద్దతు సత్తన్నకే
### రాష్ట్ర కన్వీనర్ విజయకుమార్



**వరంగల్ వాయిస్, రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు పూర్తి మద్దతిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కనుగుంట్ల విజయకుమార్ తెలియజేశారు. భూపాలపల్లిలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డి నిజమైన ఉద్యమకారులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తారని తెలియజేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయతోనే ఏర్పడిందని, కేసీఆర్ కు అధికారం ఇస్తే మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిల్చారని విజయ్ కుమార్ విమర్శించారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో జేఏసీ ఫౌండర్ నల్ల రామకృష్ణ, ఎండీ నజీర్, బైరపాక సురేందర్, ఎండీ జావీద్, ఎం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించండి
### దాస్యం రేవతి భాస్కర్ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 9, 54వ డివిజన్లలో సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతి భాస్కర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా నాయకుడు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేటువంటి నాయకుడు, ప్రజా సమస్యలపైన అవగాహన ఉన్న నాయకుడు దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముందుగా ప్రచారంలో మహిళలంతా బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు చీకటి ఆనంద్ శారద, గుంటి రజిత శ్రీనివాస్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం శాయంపేట మండలంలోని గట్ల కనపర్తిలో ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50మంది దంపతులు పాల్గొన్నారు. భోగేశ్వర ఆలయం ప్రధాన అర్చకులు మధుసూదన్ నిర్వహణలో ఘనంగా వ్రతాలు నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచి, చైర్మన్ ప్రభాకర్, భజన మండల అధ్యక్షుడు కుంభా అశోక్ కుమార్, వైనాల సంతోష్ బాబు, అబ్బోజు రవీందర్, శ్రీనివాస్, కూడా వాసుదేవ మూర్తి, అప్పని సురేందర్, వెలుగుల రాంబాబు, మహిళా టీం అధ్యక్షురాలు వెలుగుల కవిత, అప్పని అనిత, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని టీటీడీ కార్యక్రమం నిర్వాహకులు రామిరెడ్డి కృష్ణమూర్తి తెలిపారు.

# ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా చర్యలు

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లాలో సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్, కౌశిక్ రాయ్ లు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్నికల భద్రత, ఎలక్షన్ నిర్వహణలో భాగంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రశాంతంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలని, పోలీసు బృందాలు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. మావోయిస్టు ప్రభావిత, సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పెంచాలని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఈవీఎంలను పటిష్ట బందోబస్తు మధ్య తరలించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు





భద్రత కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయాలన్నారు. అనంతరం ఎస్పీ కిరణ్ భద్రతా ప్లానింగ్, బందోబస్తు, పకడ్బందీ పోలింగ్ నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్ట్ ఎఫెక్టెడ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టామని, జిల్లా పోలీసులతో పాటు, కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు చేశామన్నారు. అంతర్రాష్ట్ర ,ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్పోస్టుల్లో నిఘా పెంచి ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా తగిన చర్యలు చేపడుతున్నామని, ఎన్నికల్లో నేరాలకు పాల్పడే రౌడీ షీటర్, సమస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేశామని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటేసేలా చేపట్టామని చర్యలు తీసుకుతున్నానని ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రాములు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఉమాచారి, భూపాలపల్లి, చిట్యాల, కాటారం, మహాదేవ్ పూర్ సీఐలు, రామ్ నర్సింహారెడ్డి, వేణు చందర్, రంజిత్ రావు, కిరణ్, ఎస్బీ, ఇన్ స్పెక్టర్ సూర్య ప్రకాశ్, ఎలక్షన్ సెల్ ఇంఛార్జ్ పులి వెంకట్, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వలసలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం హౌస్ బుజుర్గు గ్రామంలో బీజేపీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌస్ బూజుర్గు గ్రామానికి చెందిన ఐదో వార్డ్ మెంబర్ ఎస్ డీ సర్దార్, ఎస్ డీ ఇమామ్ పాషల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కు చెందిన 25మంది యువకులు బీజేపీలో చేరారు. వారికి బీజేపీ రాష్ట్ర నాయకులు వంగాల సమ్మిరెడ్డి, ముత్యాల శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మల్కపేట రవి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ మీద విసుగు చెంది బీజేపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, వంగాల బుచ్చిరెడ్డి, ఆత్మకూర్ ఎంపీటీసీ భయ్యా రమారాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, రూబీ కార్యదర్శి భయ్యా పైడి, బొల్లెపెల్లి రాజు, పాయిరాల రాజేందర్, పిట్టల స్వామి, పిసాల సాంబయ్య, భయ్యా అఖిల్, గండి సాయి, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డికి కలిసొస్తుంది. బీసీ ముఖ్యమంత్రి ప్రకటన ఓవైపు.. ఎస్సీ రిజర్వేషన్ల కోసం ఎమ్మార్పీఎస్‌తో అవగాహన ఒప్పందం మరోవైపు బీజేపీకి కలిసి వచ్చే అంశంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే భూపాలపల్లిలో ఇద్దరు 'గండ్ర'ల వైఖరి పట్ల ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కమల వికాసం పక్కాగా మారింది. ప్రచారంలో భాగంగా 'వరంగల్ వాయిస్ ప్రతినిధి'తో కీర్తి రెడ్డి మాట్లాడుతూ.. డబ్బు సంచులతో వచ్చే బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులను నమ్మొద్దన్నారు. ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు.



# బీజేపీ 'కీర్తి' కెరటం

**భూపాలపల్లిలో కాషాయ జెండా ఎగరడమే లక్ష్యం**

**ఇద్దరు గండ్రల నడుమ కమల వికాసం**

**ప్రచారంలో దూసుకెళుతున్న కీర్తి రెడ్డి**

**అభివృద్ధి నా ఎజెండా అంటూ హామీ**



(వరంగల్ వాయిస్, భూపాలపల్లి)

ప్రజల ఆశీర్వాదం భారతీయ జనతా పార్టీపై ఉందని ఆ పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. ప్రతి ఐదేళ్లకు ఎన్నికలు వస్తాయి. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆమె కోరారు. నిజంగా బీజేపీ మాదిగలను సంసిద్ధం చేయగలిగితే సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి , కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావులలో ఎవరో ఒకరికి మాత్రం తప్పకుండా గండి పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ సైన్యం క్షేత్రస్థాయిలో బీజేపీకి సపోర్టు చేయగలిగితే భూపాలపల్లిలో కీర్తి రెడ్డి పై చేయి సాధించే అవకాశం లేకపోలేదు.

## అభివృద్ధి నా ఎజెండా..

భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి తన ఎజెండా అని... తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రగతికి బాటలు వేస్తానని కీర్తి రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీజేపీ ప్రచారాన్ని ఉధృతం చేసిన ఆమె పలు గ్రామాల్లో ఆత్మీయ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. మీరు ఆశీర్వదించి శాసనసభకు పంపిస్తే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ నియోజకవర్గంలో మార్పులు తీసుకొస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామాల్లో అమలు చేయిస్తానన్నారు. కేంద్రం, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను, వ్యత్యాసాన్ని గుర్తించి ఈసారి బీజేపీకి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మవద్దని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ప్రగతికి పాటుపడాలన్నారు. తనకు సంపూర్ణ మద్దతు తెలిపి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కీర్తి రెడ్డి కోరారు.

## వచ్చేది బీజేపీ ప్రభుత్వమే..

రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని, తనను ఆశీర్వదిస్తే భూపాలపల్లి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నిలుపుతానన్నారు. తన కోసం పార్టీ కార్యకర్తలు ఎన్నికల వరకు కష్టపడితే నేను ఐదేళ్ల పాటు కష్టపడి అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కీర్తి రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు ఓట్ల కోసం వచ్చి మీకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తారని అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.

## ఈ సారి గండ్రలకు గండి కొడదాం..

ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర సత్యనారయణరావులకు ఓటమి తప్పదన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలన్నీ మూకుమ్మడిగా బీజేపీకి మద్దతు పలుకుతున్నాయని తెలిపారు. గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి రావాలని చూస్తుందని, కుటుంబ పాలనకు పెద్దపీట వేస్తున్న బీఆర్ఎస్ కూడా మరోమారు ప్రజల్ని వంచించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రజలు వారి మాయ మాటలను నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీట్ల పంచాయతీలో తలమునకలైంది. అధికార బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలతో పాలన నడుపుతున్నది. ప్రజలారా ఆలోచించండి.. సుస్థిరత ప్రభుత్వాన్ని అందించే బీజేపీ కావాలా? మోసకారులు కావాలో మీరే నిర్ణయం తీసుకోండని కీర్తి రెడ్డి సూచించారు. బీజేపీని చూస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ గుండెల్లో దడ మొదలైందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

## పార్టీలోకి వలసల వెల్లువ..

ఈసారి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో కాషాయ పార్టీలోకి వలస బాట పడుతున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువ నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ కీర్తి రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఆమె కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసపూరిత రాజకీయాలు నచ్చకనే ఆ పార్టీలను వీడుతున్నారని ఆమె చెబుతున్నారు. బీజేపీ ప్రభుత్వంతోనే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు తగిన గుణపాఠం చెప్పాలని కీర్తి రెడ్డి కోరారు. ఆశీర్వాదం మీది.. అభివృద్ధి నా బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో ఒకసారి బీజేపీపి జెండా ఎగరవేస్తే అభివృద్ధి పథంలో రాష్ట్రం పయనిస్తుందని తెలిపారు. గడిచిన తొమ్మిదేళ్లలో ప్రధాని మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, వివిధ రంగాల్లో సాధించిన విజయాలే రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తాయని కీర్తి రెడ్డి పేర్కొన్నారు.















వరంగల్ వాయిస్ Evening Daily
సోమవారం 27, నవంబర్ 2023
www.warangalvoice.net





# ఆరూరికి జననీరాజనం





## అభివృద్ధి.. సంక్షేమమే తన ఏజెండా..

### అడుగడుగున బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

### హ్యాట్రిక్ విజయం పక్కా

### బీజేపీ, కాంగ్రెస్‌ల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

### వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్

**వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆయనకు జననీరాజనం పలుకుతున్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొంటుండడంతో గ్రామాలు, తండాలు హోరెత్తుతున్నాయి. జై కేసీఆర్.. జై ఆరూరి.. జై రమేష్ అన్న నినాదాలతో పల్లెలు మారుమోగుతున్నాయి.**

(వరంగల్ వాయిస్, వర్ధన్నపేట)

ప్రచారానికి విచ్చేసిన ఆరూరిపై ప్రజలు అడుగడుగున పూలు చల్లుతూ, డప్పు చప్పుళ్ల మధ్య యువకులు డ్యాన్సులు చేస్తూ ఆయనవెంట నడుస్తున్నారు. మహిళలు మంగళహారతులు, బతుకమ్మలతో హాజరై కోలాటాలాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట నడుస్తూ.. జై తెలంగాణ.. కారు గుర్తుకే మన ఓటు అంటూ, ఈలలు, కేరింతలు కొడుతూ నినాదాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా 'వరంగల్ వాయిస్'ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. వర్ధన్నపేటలో మరోమారు గెలవడం ఖాయమంటూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

#### అభివృద్ధి, సంక్షేమమే నా ఎజెండా..

ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తన ఎజెండా అని వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత పదేళ్లుగా వర్ధన్నపేట ప్రజలకు అందుబాటులో ఉన్నానని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని చెప్పారు. రెండు దశాబ్దాల రాజకీయ జీవితంలో ప్రజలే నా కుటుంబం అనుకున్నా.. ఏ ఆపద వచ్చినా, అర్ధరాత్రి తలుపు తట్టినా అక్కున చేర్చుకున్నా.. కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు అండగా ఉన్నా అని ఆరూరి రమేష్ తెలిపారు. తన తండ్రి దివంగత ఆరూరి గట్టుమల్లు ట్రస్ట్ ద్వారా అనేక ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహించాను. ఎందరో పేదలను తమ ట్రస్ట్ ద్వారా ఆదుకున్నా. ఇక్కడ యువతకు వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడంతో పాటు సొంత నిధులతో మహిళలకు కుట్టు మిషన్లు ఇప్పించానన్నారు. ప్రజల మద్దతుతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, వర్ధన్నపేట నియోజకవర్గంలో సాగు, తాగునీరు, ఆలయాల అభివృద్ధి, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం వంటి అభివృద్ధి పనులు చేశానని పేర్కొన్నారు. వర్ధన్నపేటలో రోడ్డును విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించానని ప్రభుత్వ పథకాలు, సీఎం రిలీఫ్ ఫండ్ అత్యధికంగా మంజూరు చేయించానని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలకు లింకు రోడ్లు నిర్మించినట్లు ఆరూరి రమేష్ పేర్కొన్నారు.

#### కష్టాలు తీర్చడమే నా పని..

నిరుపేదల కష్టాలు తెలిసిన వాడిని.. అవి తీర్చడమే బాధ్యతగా ఎంచుకున్నా.. నియోజకవర్గ సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పెట్టుకున్న.. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నానన్నారు ఆరూరి రమేష్. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మీకు సేవ చేసే భాగ్యం కలిగింది. మూడోసారి మీ ముందుకు వస్తున్నా.. నాకు అండగా ఉండండి. అభివృద్ధి చూసి నాకు మద్దతు ఇవ్వండని కోరుతున్నారు. కాంగ్రెస్, బీజేపీలు అవకాశవాద రాజకీయ పార్టీలని, అటువంటి పార్టీల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కాంగ్రెస్ తెలంగాణకు చేసింది ఏమీ లేదని, ఆ పార్టీ మరోసారి అవకాశం కల్పించాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టింది ఏమిటో చూపించాలన్నారు. ఈ రెండు పార్టీలను ప్రజలు తిరస్కరించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ దేని తెలిపారు. విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ముచ్చటగా మూడోసారి గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని, పేద ప్రజలకు అండగా గులాబీ జెండా నిలుస్తుందని ఆరూరి రమేష్ స్పష్టం చేశారు.

#### ఆరూరి వెంటే జనం..

ప్రజల కష్టాల్లో అండగా ఉంటూ.. నేనున్నానంటూ భరోసా ఇస్తూ, మాలో ఒకడిగా ఉంటున్న ఆరూరిని గెలిపిస్తామంటూ పల్లెలు, తండాలు ఆయన వెంట కదులుతున్నాయి. ఏ గ్రామానికి వెళ్లినా బతుకమ్మలు, బోనాలు, డప్పు చప్పుళ్లు, కోలాటాలతో ఎదురెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న ఆరూరి రమేష్ ను ఆదరిస్తున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులంతా ఆయన గెలుపు కోసం కృషి చేస్తున్నాయి. ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఆదరించి, కారు గుర్తుకు ఓటు వేసి ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు.

#### మూడోసారి ఆశీర్వదించండి..

వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని ఆరూరి రమేష్ కోరారు. ఎన్నికలు రాగానే ఎందరో లీడర్లు గ్రామాలకు వస్తారని, వారి మాయ మాటలు నమ్మొద్దు అన్నారు. మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్న వారిని తరిమి కొట్టి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న తనను గెలిపించాలని కోరారు. తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యుల కంటే ప్రజల మధ్యే ఎక్కువగా గడిపానన్నారు. కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో అభ్యర్థులు దొరకక మాజీ పోలీస్ అధికారిని తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ కౌంటర్ల పేరిట ఎందరినో హత్య చేసిన ఆయనకు ప్రజలు ఎలా ఓట్లు వేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థి వలస పక్షులాంటి వారని, ఆయన గురించి ప్రజలకు పూర్తిగా తెలుసన్నారు. ప్రజలను మభ్యపెట్టి బూటకపు వాగ్దానాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రతిరోజు ప్రజాక్షేత్రంలో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని చెప్పారు. మూడోసారి ఆశీర్వదించి గెలిపిస్తే వర్ధన్నపేటలో మరింత అభివృద్ధి చేస్తానని ఆరూరి రమేష్ హామీ ఇచ్చారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. ఆరు దశాబ్దాలు పరిపాలించిన పార్టీలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కమీషన్లకే పరిమితం అయ్యారని ఆరోపించారు. తనపై అసత్యాలు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. ఓటు భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ఎవరికి ఓటు వేయాలో ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయ్యారని ఆరూరి రమేష్ తెలిపారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.









# పశ్చిమలో అభి'నవ' జోష్..

## బాబాయి కోసం అబ్బాయి పోరాటం

## తన ఆప్యాయతతో ప్రజలను ముగ్ధుల్ని చేస్తున్న యువనేత

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీని మూడోసారి అధికారంలోకి తీసుకురావడానికి అధినాయకుడు కేసీఆర్ విస్తృత ప్రచార సభల్లో పాల్గొంటుండగా, యువ నేత కేటీఆర్ వినూత్న ప్రచారాలకు తెరలేపారు. ఇక పలు నియోజకవర్గ పరిధిలో ప్రజలతో మమేకమవుతూ యువ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. అందులో భాగంగానే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో యువ నాయకుడు, 60వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ దాస్యం అభినవ్ భాస్కర్ తన బాబాయి ఉద్యమ నాయకుడు భారాస పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ గెలుపు కోసం మున్సిపాలిటిలోని పలు డివిజన్లను ఇప్పటికే చుట్టేసి ఓటర్లను తనదైన ఆప్యాయతతో ఆకర్షించాడు. సోమవారం తన సొంత డివిజనైనా 60వ డివిజన్ లో 1000 మందితో డివిజన్ లఓ భారీ ర్యాలీని నిర్వహించారు. భారాస శ్రేణులు, ప్రజలు పెద్ద మొత్తంలో తరలి వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ఆసాంతం డప్పు చప్పుళ్లు, కోలాటాలతో ఉర్రుతలూగింది. తెలంగాణ చౌరస్తా, సుబేదారి జంక్షన్, వడ్డేపల్లి చౌరస్తా, పోచమ్మ గుడి వద్ద అగుతూ ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్, అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ తెలంగాణ చౌరస్తా వద్ద హాజరై మాట్లాడారు. 'మీ అందరి బిడ్డగా ఆశీర్వదించి కడుపులో పెట్టుకుని కాపాడాలని మీరు ఎప్పుడు పిలిస్తే అప్పుడు మీ ముందు వాలుతానని హామీ ఇచ్చారు. దయచేసి కారుకు ఓటేసి బీఆర్ ఎస్ పార్టీకి అండగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం వడ్డేపల్లి పోచమ్మ తల్లి దేవాలయం వద్ద ర్యాలీకి హాజరైన అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాలీ ఇంత దూరమైన చివరి వరకు వేచి ఉన్న నా కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మీకు ఒక్క విషయమే చెప్పదలచుకున్నా..వినయ్ బాబాయ్ మీ కంటి ముందు ఉండే అభ్యర్థి కాబట్టి ఆయనకు మనం అండగా ఉండి ఇక్కడి నుండే భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపితే మనకు మంచి రిటర్న్ వస్తాయని అభినవ్ భాస్కర్ తెలిపారు. ర్యాలీని విజయవంతం చేసిన మీ అందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణ శ్రవణ్ కుమార్, డివిజన్ ఇంచార్జి తండమల్ల వేణు, డివిజన్ ప్రెసిడెంట్ రాంరాజ్, 59వ డివిజన్ ప్రెసిడెంట్ నీలం సుహస్, కంటెస్టు కార్పొరేటర్ అభ్యర్థి నీలం పావని, డివిజన్ భారాస కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









వరంగల్ వాయిస్ Evening Daily
సోమవారం 27, నవంబర్ 2023
www.warangalvoice.net

# మెట్టుగుట్టపై కార్తీక పౌర్ణమి పూజలు

## భారీగా తరలివచ్చిన భక్తులు

**వరంగల్ వాయిస్, మడికొండ :** ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమైన, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో కార్తీకపౌర్ణమి, కార్తీక మాస రెండవ సోమవారం సందర్భంగా నిర్వహించిన పూజలకు భక్తులు పోటెత్తారు. ఉదయం శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం భక్తలచే ఘనంగా అభిషేకములు, పూజలు జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారిని దర్శించి, అభిషేకించారు. మధ్యాహ్నం స్వామి వారికి అన్నపూజ నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరణ చేసి భక్తులకి దర్శనం కల్పించారు. రామాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి





ప్రత్యేక అర్చనలు చేశారు. సాయంకాలం సూర్యాస్తమయం అనంతరం స్వామి వార్లకి ఆకాశ దీపోత్సవం నిర్వహించి, ప్రదోషకాల రుద్రాభిషేకం చేసి, లక్షపుష్పార్చన విశేషంగా అలంకరణ చేసి, నీరాజన మంత్రపుష్పాలు, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.శేషు భారతి, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సీఎంకు సవాల్ విసురుతున్న బరిగెల శివ

## కామారెడ్డిలో కేసీఆర్‌పై పోటీ



**వరంగల్ వాయిస్, కామారెడ్డి :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డిలో బరిలో నిలిచిన బరిగెల శివ ముఖ్యమంత్రి కేసీఆర్ కే సవాల్ విసురుతున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా ఆయన బాటలో నడుస్తున్న శివ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి పైన పోటీ చేస్తున్న ఏకైక దళిత బిడ్డ. మీరు వేసే ఓటు నాకోసం కాదు ఆత్మగౌరవం కోసం.. మీరు ఇచ్చే డబ్బులు నా కోసం కాదు జై భీమ్ ఆశయం కోసం అంటూ తన ప్రచారంలో ప్రత్యేకతను చాటుకుంటున్నారు. నేను ఓడిపోతనా.. గెలుస్తనా తర్వాత ముచ్చట కానీ తెలంగాణలో ఉన్నటువంటి అందరి ఆత్మగౌరవం మాత్రం కామారెడ్డిలో ఉందని చెప్పగలనని ఘంటా పథంగా చెబుతున్నారు. సీరియల్ నంబర్ 28 గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వెసి ఆశీర్వదించాలని కోరుతున్నారు.

**ANNEXURE 47**
**Format C-1**
Declaration about criminal cases
(As per the judgement dated 25 th september.
of H'ble supreme court in WP (civil) No.536 of 2011
(PI foundation & ORS vs Union of India & Anr)
Name and address : **Kumarswamy Pendela, Vellampally**
Name of Party : **Independent**
Name of Election: **General Election, to the TSLA 2023**
Name of Constituency: **PARKAL -104**
I **Kumarswamy Pendela** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| SL. No. | Name of Court | Case No and Dated | Status Cases | Sections of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | JFMC BALLARPUR | 342/2018 | Pending | IPC-420, actual case on college where work in past |

(B) Details about cases of conviction for criminal Offences

| SL. No. | Name of Court | Description of Punishment | Maximum Punishment imposed | |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా

## వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ వాయిస్, క్రైం :** ఎన్నికల వేళ అధికారులు సమన్వయంలో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సోమవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించనున్న శాసన సభ ఎన్నికల్లో పోలీసులు నిర్వర్తించాల్సిన విధులపై దిశా నిర్ధేశం చేశారు. డీసీపీలు, ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్న ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ ఎన్నికల రోజున ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోనేందుకు పతిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ అధికారులు ఎన్నికల సామగ్రిని స్ట్రాంగ్ రూంల నుంచి ఎన్నికల కేంద్రంలోనికి తరలించడంతో పాటు, ఎన్నికల అనంతరం ఎన్నికల సామగ్రిని తిరిగి స్ట్రాంగ్ రూంలకు చేర్చేవరకు ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే పోలీస్ కేంద్రల్లో ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలన్నారు. ఇందుకుగాను ముందస్తు సమచారాన్ని సేకరించాల్సి ఉంటుందన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అల్లర్లు సృష్టించే వారిపై నజర్ పెట్టడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలన్నారు. అలాగే ఓటర్లను ప్రలోభ పెట్టేవారిపై నిఘా పెట్టాలన్నారు. ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లుగా గుర్తిస్తే వాటి సాక్ష్యాధారాలతో సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని కోరారు. ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడినట్లుగా నిర్ధారణ జరిగితే తక్షణమే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఓటర్లకు భరోసాకలిగించే విధంగా ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్‌బారీ, సీతారాం అదనపు డీసీపీ రాగ్యానాయక్‌తో పాటు ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మేమంతా నరేందర్ వెంటే..

## ముదిరాజ్‌ల మద్దతు

## ఆత్మీయ సమ్మేళనానికి భారీగా హాజరు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** మేమంతా వరంగల్ తూర్పు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ వెంటే ఉంటామంటూ ముదిరాజ్ లు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రాజశ్రీ గార్డెన్ లో ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు బయ్య స్వామి ఏర్పాటు చేసిన ముదిరాజ్ కుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ కు మద్దతు ముదిరాజులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. ముదిరాజ్ లకు బీఆర్ ఎస్ సర్కార్ పెద్ద పీట వేసిందన్నారు. చేరువులపై హక్కు, చేప పిల్లలు పంపిణీ, కుల వృత్తుల ప్రోత్సాహకాలు ఇలా గొప్పగా ప్రభుత్వం చేయూతనందిస్తున్నదన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ముదిరాజులను పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గాన అత్యంత పేదలుగా ముదిరాజులు ఉన్నారని వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాన్నారు. ముదిరాజ్ సొసైటీ ఏర్పాటుకు కృషి చేశామన్నారు. నియోజకవర్గంలో ముదిరాజులు నాకు ఎంతో తోడ్పాటును అందిస్తూ నా వెంట నడుస్తున్నారన్నారు. దేశాయిపేటలో పెద్దమ్మ గుడి నిర్మాణం జరుగుతోందని, దానికి నేను వ్యక్తిగతంగా డబ్బులు అందించడం జరిగిందన్నారు. ముదిరాజ్ ఆత్మగౌరవ భవనం నిర్మాణం పూర్తి కావచ్చిందన్నారు. ఖిలా వరంగల్ లో మేయర్ గా ఉన్నప్పుడు భవనం నిర్మించామని గుర్తు చేశారు. సబ్బండ జాతి అభివృద్ధి చెందాలంటే ప్రజలకు ఎం కావాలో తెలుసుకొని వారి అభివృద్ధికి నాయకులు తోడ్పాటును అందించాలి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముదిరాజు జిల్లా అధ్యక్షులు బయ్య స్వామి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిం మసూద్, కార్పొరేటర్ చింతాకుల అనిల్, జడ్ఆర్‌సీసీ మెంబర్ చింతాకుల సునీల్, బీఆర్ఎస్ నాయకులు కలకొండ అభిలాస్, భిక్షపతి, ఉమేష్, వాసు, సాంబయ్య, సదానందం, రాజన్ బాబు, శ్రీనివాస్ ముదిరాజ్ నాయకులు హాజరయ్యారు.

**ANNEXURE 47**
**Format C-1**
Declaration about criminal cases
(As per the judgement dated 25 th september.
of H'ble supreme court in WP (civil) No.536 of 2011
(PI foundation & ORS vs Union of India & Anr)
Name and address : **Chimmani Devaraju, Athmakur**
Name of Party : **Independent**
Name of Election: **General Election, to the TSLA 2023**
Name of Constituency: **PARKAL -104**
I **Chimmani Devaraju** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| SL. No. | Name of Court | Case No and Dated | Status Cases | Sections of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | Mattewad PS | 276-2022 | Pending | IPC-379 |

(B) Details about cases of conviction for criminal Offences

| SL. No. | Name of Court | Description of Punishment | Maximum Punishment imposed | |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com